ఆంధ్రప్రభ

# జోసెఫ్ అంతోని ఆరోగ్యనాథ్‌కు సేవా పురస్కారం

గుంటూరు రూరల్, జనవరి 27 (ఆంధ్రప్రభ) : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ది భారత్ అభ్యుదయ సేవా సంస్థ విధి నిర్వహణలో చేసిన ఉత్తమ సేవల అందించి నందుకుగాను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ది భారత్ అభ్యుదయ సేవా సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసఫ్ అంతోని ఆరోగ్య నాథ్ మాట్లాడుతూ స్వర్గీయ చుక్కా పీటర్ పాల్ 1978లో స్థాపించిన స్వచ్ఛంద సేవా సంస్థ ది భారత్ అభ్యుదయ సేవా సమితి స్థాపించడం జరిగిందని, గత 15 సంవత్సరాలలో ది భారత్ అభ్యుదయ సేవా సమితి చుక్క జోసెఫ్ అంతోని ఆరోగ్య నాథ్ ఆధ్వర్యంలో 350 మురికివాడలలో పిల్లలకు విద్య మరియు వైద్య పోషక ఆహార స్కూల్ మరియు ఆర్ఫాన్ స్కూల్ నిర్వహించడం జరిగింది. యడ్లపాడు మండలం గోపాలపురం గ్రామంలో బాలికలకు ఆశ్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా వృద్ధులకు రోజువారి భోజన సదుపాయం కల్పించడం, పేద విద్యార్థులకు, మరియు కాలేజీ విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేయడం జరుగుతుంది. అలాగే అనుకోకుండా సంభవించే ప్రకృతి వైపరీత్యాలకు తమ సంస్థ వంతు సహాయ సహకారాలను అందజేస్తుందని, ఈ సందర్భంగా తెలియజేశా రు. ఈ ప్రశంస పత్రం అందుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ ఉత్సాహంతో సంస్థను పేద ప్రజలకు సేవలు చేరవేయటంలో మరింత బాధ్యతను పెంచిందని తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో ది భారత్ అభ్యుదయ సేవా సమితి ప్రతినిధులు గర్నెపూడి ప్రశాంతి, సత్య హవిలా, జెట్టి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆరోగ్యనాథ్